

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 9 మందికి 3 రోజుల జైలు శిక్ష

మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్ పట్టణంలో శనివారం పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి జిల్లా జడ్జి ముందు హాజరు పరచగా 9 మందికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది పలుచోట్ల డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా 11 మంది ద్విచక్ర వాహన చోదకులు పట్టుకున్నట్టు వారు తెలిపారు., వీరిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కోర్టు నందు హాజరుపరచగా శ్రీమతి డి నిర్మల జడ్జి 9 మందికి నగదు జరిమానా, ఒకరికి 2,500/- రూపాయలతోపాటు 3 రోజుల జైలు శిక్ష, మరొకరికి 2000 రూపాయల నగదు జరిమానా 2 రోజుల జైలు శిక్ష విధించడం జరుగుందన్నారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 12 మార్చి 2023



అసెంబ్లీలో అడుగు పెట్టని

నల్లమల్ల ఆడపడుచు

- అన్ని రంగాలలో సమానం అంటూ... వివక్షత
- 60 ఏండ్లుగా అవకాశం ఇవ్వని రాజకీయ పార్టీలు ?

నవతెలంగాణ - అచ్చంపేట

నల్లమల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం. 1965 నుంచి 2018 వరకు జరిగిన ఎన్నికలలో ఇప్పటివరకు ఒక్క ఆడ పడుచు కూడ అసెంబ్లీలో అడుగు పెట్టలేదు. ఎస్సీ జనరల్ రిజర్వుడు అయినప్పటికీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మహిళల కు అవకాశం దక్కడం లేదు. రెండు రోజుల క్రితం ప్రపంచ మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నాం. నల్లమల ప్రాంతం ఎస్సీ నియోజకవర్గంలో మహిళలకు రాజకీయ పార్టీలు వివక్ష చూపుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దానికి ప్రత్యేక కథనం వాస్తావానికి పూర్వ కాలంలో బల్మూర్ మండలం కొండనాగుల గ్రామానికి చెందిన అచ్చమాంబ అనే మహిళ ఈ ప్రాంతంలో పాలన చేసిందని కరువు సమయంలో ఆకలితో అలమటిస్తున్న పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిందని సమాచారం. అందుకే.. అచ్చ మాంబ పేరుతో అచ్చంపేట వచ్చిందని ఇక్కడ పెద్దలు చెప్పుతున్నారు. పట్టణంలో నాలుగు కొనేరు రుసు తొవ్వించారని చరిత్ర చెబుతుంది. ప్రస్తుతం రెండు కొనేర్లు ఉన్నాయి. మహిళ పాలించిన ప్రాంతంలో 60 ఏండ్లుగా మహి ళలకు పాలన అవకాశం దక్కలేదు. మహిళ సాధి కారత అంటూ గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చే రాజకీయ నాయకులు 60 ఏళ్లుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏ రాజకీయ పార్టీలు ప్రకటించ లేదన్నారు. అన్ని రంగాలలో మహిళలకు సమానంగా సరైన విధానం ఉన్నప్పుడే... మహిళల సాధి కారత సాధ్యం అవుతుంది. అచ్చంపేట నియోజ కవర్గంలో మహిళ పట్ల రాజకీయ పార్టీలు వివక్షత చూపుతున్నాయి. పురుషా ధిక్యం అచ్చంపేట నియోజకవర్గంలో స్పష్టంగా కనిపి స్తుంది. ఏదిఏటి నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి నుంచి గువ్వల అమల, కాంగ్రెస్ నుంచి డాక్టర్ అను రాధ , వైఎస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు ప్రచారంలో ఉన్నప్పటికి సాధ్యం కాదని నియోజకవర్గంలో చర్చ మమ్మురంగా జరుగుతుంది.



మహిళ పాలించిన ప్రాంతంలో 60 ఏండ్లుగా మహిళలకు పాలన అవకాశం దక్కలేదు. మహిళ సాధికారత అంటూ గొప్పగా ఉపన్యాసాలు ఇచ్చే రాజకీయ నాయకులు 60 ఏండ్లుగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏ రాజకీయ పార్టీలు ప్రకటించ లేదు. అన్ని రంగాలలో మహిళలకు సమానంగా సరైన విధానం ఉన్నప్పుడే.. మహిళల సాధికారత సాధ్యమౌతుందని పలువురు తెలిపారు.

అచ్చంపేట- ఎమ్మెల్యేలు

1962 లో	- కె. నాగన్న
1967	- పుట్టపాక మహేంద్రనాథ్
1972	- పుట్టపాక మహేంద్రనాథ్
1978	- అర్.ఎం మనోహర్
1983	- పుట్టపాక మహేంద్రనాథ్
1989	- డి.కిరణ్ కుమార్.
1994	- పి.రాములు
1999	- వి. రాములు
2004	- డాక్టర్ వంశీకృష్ణ .
2009	- పి. రాములు.
2014	- గువ్వల బాలరాజు.
2018	- గువ్వల బాలరాజు

బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం

- రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ.రాములు

నవతెలంగాణ -జడ్చర్ల

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ కార్మిక కర్షక విధానాలను తుంగలో తొక్కేస్తూ ప్రజా మధ్యతరగతి సమస్యలను పక్కకు నెట్టేసి కులం మతం ఎన్నికల పేర్లతో ప్రజల మధ్య చిచ్చుబెట్టి ప్రజా సమస్యలను నిరూగారుస్తున్నదని జడ్చర్లలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ లో మండల సదస్సును నిర్వహించారు. అనంతరం సిఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లెల్లి కురుమూర్తి మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలో ఏర్పడిన కార్మిక చట్టాలను వ్యవసాయ కూలీల చట్టాలను రైతు చట్టాలను రోజురోజుకు నిర్వీర్యం చేసి ప్రభుత్వ వ్యవస్థను కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. కావున ఏప్రిల్ నెల ఐదవ తేదీ మండలి ఢిల్లీలో జరిగే చలో పార్లమెంటు ముట్టడి. కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాల్లో గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడుతామని ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రజా సమస్యలు పైన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తా మన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలే జగన్, జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, ఆందాలు, సాయిలు, ఎండి ముస్తా, రామచంద్రయ్య, బాల నాగయ్య, రామచంద్రయ్య, బాలయ్య, వెంకటేష్, అంజనేయులు, తిరుపతయ్య, వెంకటయ్య రైతులు. కార్మికులు, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తప్పిపోయిన మహిళను కుటుంబ సభ్యులకు అప్పగింత



నవ తెలంగాణ- జడ్చర్ల

కొడుకుతో కలిసి తిరుపతి వెళుతూ అర్ధరాత్రి బస్సు దిగి తప్పి పోయిన మహిళను కాపాడి తిరిగి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. శ్రీ రమేష్ బాబు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... హైదరాబాద్ కు చెందిన కొప్పెర రాణి తన కుమారుడైన సందీప్ తో కలిసి శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో ఆరాంఘర్ నుంచి తిరుపతి వెళ్లేందుకు ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సులో ఎక్కినట్లు తెలిపారు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆ బస్సు జడ్చర్ల సమీపంలోని జాతీయ రహదారిపై ఉన్న ఓ దాబా దగ్గర ఆపగా మూత్ర విసర్జనకు రాణి బస్సుదిగిపోవడంతో బస్ డ్రైవర్ నిర్లక్ష్యంగా వెళ్లిపోయాడన్నారు. బస్సు స్లీపర్ కోచ్ కావడంతో తప్పిపోయిన మహిళ సీటు పైన ఆమె కొడుకు సందీప్ నిద్ర పోయి ఉన్నాడని తల్లి తప్పిపోయిన సంగతి తెలియదన్నారు. ఎస్సై ఆదేశంతో రాత్రిపూట పెట్రోలింగ్ పెంచడం వల్ల జాతీయ రహదారి సమీపంలో ఒక మహిళ దాబా ఆవుతూ విచిత్రంగా ప్రవర్తిస్తుంది సమాచారం అందడంతో అక్కడికి చేరుకొని ఆమె వివరాలు సేకరించినట్టు పేర్కొన్నారు. కాగా బాధిత మహిళ స్థిమితం సరిగ్గా లేకపోవడంతో వివరాలు చెప్పలేకపోయిందని దీంతో దాబా దగ్గర వచ్చి పోయే వాహనాల వివరాలు సేకరించి సంబంధిత ట్రావెల్ ఏజెన్సీలకు ఫోన్ చేసి తెలుసుకోగా అప్పటికే ఆ బస్సు కడప దగ్గర వెళ్లుస్తున్న గుర్తించామన్నారు. దీంతో ఆ మహిళను వెల్లంలోని బీసీ బాలికల వసతి గృహంలో రాత్రికి ఉంచి ఉదయాన్నే కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించినట్లు తెలిపారు.

ఆసరా పింఛన్లు మంజూరు చేయాలి

నవ తెలంగాణ - అచ్చంపేట



గత మూడు నెలలుగా ఆసరా పింఛన్లు అందకపోవడంతో వికలా ంగులు, వృద్ధులు పడుతున్నారు తెలంగాణ ప్రభుత్వం స్పందించి జనవరి ,ఫిబ్రవరి 2 నెలలకు సంబంధించిన ఆసరా పింఛన్లు వెంటనే విడుదల చేయాలని సీనియర్ సిటిజెన్ సంఘం తాలూకా అధ్యక్షులు పి కృష్ణయ్య శనివారం నవతె లంగాణతో మాట్లా డారు. ప్రభుత్వము ఆసరా పింఛన్లు విడుదల చేయకపోవడంతో ప్రతినెల ఆస్పత్రి ఖర్చులు, నిత్య అవసర సరుకులకు, ఇంటిఖర్చులకు,వృద్ధులు వికలా ంగులు అవస్థలు పడుతున్నారు. వృద్ధాప్యంలో ఎంతో ఆసరాగా ఉంటుందన్న ఆసరా పథకాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల వృద్ధులు, వికలాంగులు,వితంతువులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి త్వరగా పింఛన్లు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాటేపల్లి విజయం ఖాయం

- తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్

నవతెలంగాణ-మహబూబ్ నగర్

కాటెపల్లి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్సీగా తన పదవీకాలంలో అధ్యాపక ఉపా ధ్యాయులకు అందుబాటులో ఉండి, వారి సమస్యల పరిష్కారం కోసం నిరం తరం కృషి చేసినట్టు తెలంగాణ ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక లలో అయనను విజయతీరాలకు చేరుస్తారని పేర్కొన్నారు. 317 జీవోతో నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేసే సత్తా కేవలం కాటెపల్లికి ఉందన్నారు. దీన్ని ఆధ్యాపక ఉపాధ్యాయులు గుర్తించాలని తెలిపారు. ఎలాంటి ఆర్భాటం లేకుండా నిశ్శబ్ద ఓటింగ్ సరళితో మెజార్టీ ఓట్లు సాధించి ఉపా ధ్యాయ ఎమ్మెల్సీగా కాటెపల్లి జనార్ద రెడ్డి విజయం సాధించడం ఖాయ మన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరు కూడా. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ఏమాత్రం ఆసక్తి లేదని, వివిధ రాజకీయ పార్టీల ప్రయోజనమే ధ్యేయంగా వారు పోటీలో ఉన్నారని విషయాన్ని గుర్తించాలని కోరారు.

'జీపీ వర్కర్ల పెండింగ్ జీతాలు చెల్లించాలి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లాలో గ్రామపంచాయతీ వర్కర్ల బకాయి జీతాలు చెల్లించాలని ఈనెల 13వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్టు తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐ టీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి తెలిపారు. శనివారం నవాబ్‌పేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ వర్కర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురు మూర్తి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పంచాయతీల్లో నాలుగు నుంచి ఏడు నెలల జీతాలు పెండింగ్ ఉన్నాయన్నారు. తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ప్రధానంగా గ్రామపంచాయతీ కార్మికులకు 10 లక్షల తపాలా బీమా చేయాలని బీపీఓ ఆదేశం ఉన్న క్రింది స్థాయిలో అధికారులు సర్పంచులు చేయడం లేదన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వా లన్నారు. ఈ క్రమశిక్షణల చేయాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇవ్వాల్సిన బకాయి జీతాలు, నిధులు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు తెలుగు సత్తయ్య, లక్ష్మయ్య, వేణు, శివకుమార్, రాము నర్సిం హులు మల్లేష్ కృష్ణయ్య వెంకటయ్య రమేష్ పెంటయ్యపాల్గొన్నారు.

శ్రీ చైతన్య, నారాయణ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి



మహబూబ్‌నగర్ : వందలాది మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన శ్రీ చైతన్య నారాయణ కళాశాల గుర్తింపు తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వందలాదిమంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలను తక్షణమే రద్దుచేసి వాటిని ప్రభుత్వమే స్వాధీనం చేసుకొని డిమాండ్ చేశారు. ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా వేధిస్తూ ఆత్మహత్యలకు ఈ కళాశాలలు కారణమవుతున్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఎవ్వరూ కూడా మీ పిల్లల్ని ఈ కళాశాలలో చేర్పించి మీ పిల్లల ప్రాణాలను కోల్పోవద్దని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి మరే విద్యార్థి కూడా ఆత్మహత్య చేసుకోకుండా చూడాలని దానికి ఈ కళాశాల గుర్తింపు రద్దు చేయడమే పరిష్కారమని ఆయన ప్రభుత్వాన్ని మరియు ఇంటర్మీడియట్ బోర్డ్ కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేసి ఈ కళాశాలలు రద్దు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు.2022-23 ఆకాడమీ పూర్తి కాకముందే శ్రీచైతన్య , నారాయణ కళాశాలలో ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్నారని ఇది ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధం కావున తక్షణమే ఈ కళాశాలల పై చర్యలు తీసుకొని గుర్తింపు రద్దు చేసి వారి పై న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ కళాశాలలపై దాడులకు సైతం ఏఐఎస్ఎఫ్ వెనుకాడబోదని హెచ్చరించారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, కృష్ణ ,శేఖర్ శ్రీను దినకర్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతిరూపం స్త్రీ

- మంత్రి డా వి శ్రీనివాస్ గౌడ్ సతీమణి శారద



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

స్త్రీ తన జీవితం మొత్తం తన కుటుంబం కోసం, తన చుట్టూ ఉన్న వారి కోసం నిరంతరం శ్రమిస్తే, ఆలోచించే నిస్వార్థపరురాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డా. వి శ్రీనివాస్ గౌడ్ గారి సతీమణి వి. శారద తెలిపారు. స్త్రీలు ప్రేమకు, అభి మానానికి, త్యాగానికి ఆదర్శనీయురాలని ఆమె అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మణవాడి వాసవి కళ్యాణ మండపంలో ప్రజా ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భూమి నుంచి అంతరిక్షం వరకు అన్ని రంగాలలో స్త్రీలు ఉత్సాహంగా, ధైర్యంగా పాల్గొం టున్నారని ఆమె తెలిపారు. ప్రస్తుత సమాజంలో స్త్రీలు ఎన్నో విజయాలు సాధిస్తు న్నన్నారని అన్నారు. సమాజంలో పురుషులతో పాటు సమానంగా మహిళలు కూడా అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. మహిళా సంక్షేమం కోసం తెలం గాణ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ సందర్భంగా మహిళలందరికీ శారద శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యురాలు జ్యోతి, మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు గుడ్డేటి మాలతి, మహిళా మండలి అధ్యక్షురాలు సంబు బాలామణి, ప్రధాన కార్యదర్శి భార్గవి, కోశాధికారి భాగ్యలక్ష్మి సువర్ణ, మ్యాదం శారద, నాగ శిరీష, డా.లక్ష్మీ శైలజ, కొండా సువర్ణ, వలకొండ శ్రీదేవి, గుండా పద్మ తదితరులు పాల్గొన్నారు.



మతం ముసుగులో రాజ్యాంగానికి తూట్లు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ



నవ తెలంగాణ - అచ్చంపేటరూరల్

మతం ముసుగులో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ అన్నారు. శనివారం అచ్చంపేట పట్టణంలోని టిఎన్‌జిఓ భవన్‌లో సీపీఎం పార్టీ అచ్చంపేట డివిజన్ స్థాయి సమావే శానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ మార్చి 15 నుంచి 30 వరకు చేపట్టే రాష్ట్రవ్యాప్తంగా సీపీఎం పార్టీ కేంద్ర కమిటీ చేపట్టబోయే ప్రజా సమస్యలపై విజయవంతం చేయాల్సిన బాధ్యత సీపీఐ(ఎం) ప్రతి కార్యకర్తపైన ఉందని పిలుపునిచ్చారు. అఖిల భారత స్థాయిలో రాబోయే ఎన్నికలలో అవలంబించాల్సిన విధి విధానాలపై రాష్ట్ర కమిటీ తీసుకున్న నిర్ణయాలను గ్రామ గ్రామానికి తీసుకెళ్లే ప్రజలలో చైతన్యం తీసుకురావడం ద్వారా రానున్న ఎన్నికలలో బీజేపీ పార్టీని ఓడించాలన్నారు. మతతత్వ, కార్పొరేటు కబంధ హస్తాల నుండి మన ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ పార్టీతో మోడీ అధికారంలోకి వచ్చాక మూడున్నర లక్షల కోట్ల ఆస్తి కలిగి ఉన్న గుజరాత్ కార్పొరేట్ వ్యాపారి అదానీ నేడు 19 న్నర లక్షల కోట్ల ఆస్తితో ప్రపంచ కుబేరుల స్థాయిలో 2వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడని అన్నారు. దేశ బడ్జెట్‌లోని సగం సంపద కేవలం అదానీ చేతిలోకి పోయిందంటే బీజేపీ అవలంభిస్తున్న కార్పొరేట్ పక్షపాత ధోరణి, నిరుద్యోగం, రైతుల పట్ల అవలంభిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను స్పష్టం చేస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేంద్రంలో బీజేపీని ఓడించాలని మార్చి 17న మెదక్ బస్సు యాత్ర వరంగల్--హుస్నాబాద్‌లో సీతారాం ఏచూరి ముఖ్య అతిథిగా హాజరుతో ప్రారంభమవుతుందని, మార్చి 23న ఆదిలాబాద్ జిల్లాలో రాఘవులు ముఖ్య అతిథిగా రెండవ బస్సు యాత్ర అలాగే మార్చి 24న నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రారంభమయ్యి రాష్ట్రంలో 33 జిల్లాలో పర్యటించి మార్చి 25న సాయంత్రం 5 గంటలకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోకి వస్తుందన్నారు. బస్సు యాత్రకు గ్రామ గ్రామ నుండి పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో వర్గం పర్వతాలు, సీపీఐ (ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి, ఎల్. దేశ్యా నాయక్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా నాయకులు ఎస్. మల్లేష్, శంకర్ నాయక్, జిల్లా మహిళా నాయకురాలు రజిత, కార్యకర్తలు చిన్న అంజయ్య, చంద్రయ్య, గోపాల్, జ్యోతి, చెన్నయ్య సి. కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

'బండి సంజయ్‌ని అరెస్ట్ చేయాలి'





నవతెలంగాణ - బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి బస్టాండ్ కూడలి వద్ద బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను మండల బీఆర్ఎస్ నాయ కులు ఎంపీపీ కమల ఆధ్వర్యంలో శనివారం దిష్టిబొమ్మ దహనం నిర్వహిం చారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత పైన చేసిన ఆరోపణలపై ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి గుండేడు చెన్నారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్ :ఎమ్మెల్సీ కవిత పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడిన మాటలకు మహిళలను కించపరిచే విధంగా ఉన్నాయని వెంటనే బండి సంజయ్‌ని అరెస్టు చేయాలని జెడ్పీటిసి శశిరేఖ బాలు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు అన్నారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత పట్ల, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై ధర్నా రాస్తారోకో నిర్వహించి దిష్టి బొమ్మను దహనం చేశారు.అనంతరం బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై రామ్ లాల్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఎంపీపీ సుదర్శన్ సర్పంచ్ సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, సర్పంచులు మంగమ్మ శ్రీనివాసులు, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు ప్రతాపరెడ్డి భాస్కర్ నాయక్, నవీనాచారి, చంద్రయ్య గౌడ్, జగన్ గౌడ వెంకటయ్య జైపాల్ రెడ్డి, బీఆర్ ఎస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేయడం నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మాట్లాడుతూ మహిళలకు కనీసం గౌరవం కూడా ఇవ్వడం బీజేపీ పార్టీకి రాదని ఒక మహిళ అని చూడకుండా బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత ఈడి విచారణ నిమిత్తం వెళ్తున్న సందర్భంగా అరెస్టు చేయకపోతే ముద్దు పెడతారా అని వ్యాఖ్యానించడం ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక మహిళ నాయకురాలు విలువ ఇవ్వడం తెలియని బండి సంజయ్‌ని వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో బండి సంజయ్ పై ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సారిక రామ్మోహన్, టౌన్ ప్రెసిడెంట్ లక్ష్మీ రవీందర్ కౌన్సిలర్లు చైతన్య బండ్ల రాఘవేంద్ర రెడ్డి గోవర్ధన్ రెడ్డి రమేష్ దేవా ఉమా శంకర్ గౌడ్ లతోపాటు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి మాజీ డైరెక్టర్ శ్రీకాంత్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్...ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు శనివారం దేశంపల్లి ఎక్స్‌రోడ్ లో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఒక మహిళ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గండీడ్ మండల పార్టీ అధ్యక్షులు పెంటయ్య నాయక్, మహమ్మదాబాద్ మండల పార్టీ అధ్యక్షులు విక్రమ్, గోపాల్ రెడ్డి, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: ఎమ్మెల్సీ కవిత మీద తెలంగాణ ఆడపడుచుల..మీద చేసిన అనుచిత వాక్యాలు చేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ని వెంటనే అరెస్టు చేయాలని ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్లో శనివారం ఫిర్యాదు చేశారు. జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బండి సంజయ్ ని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్య తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గండీడ్ మండల పార్టీ అధ్యక్షులు పెంటయ్య నాయక్, మహమ్మదాబాద్ మండల పార్టీ అధ్యక్షులు విక్రమ్,గోపాల్ రెడ్డి,వెంకటయ్య, శ్రీకాంత్ రెడ్డి, భీమయ్య, తదితరులు పాల్గొన్నారు.







బ్యాలెట్ బాక్స్‌ల పరిశీలన

నవతెలంగాణ వనపర్తి

ఈనెల 13న జరిగే మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నిక సందర్భంగా ఎన్నికలలో వాడే బ్యాలెట్ బాక్స్ లను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం పరిశీలించారు. వనపర్తి ఆర్డీఓ కార్యాలయంలో ఆదివారం పోలింగ్ సిబ్బందికి పంపిణీ చేయాల్సిన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామాగ్రి వివరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని తనఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి అధికారులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ- కోడేరు

మండల కేంద్రానికి చెందిన మైబూస్ (43) అనే గ్రామపంచాయతీ కార్మికుడు శనివారం సాయంత్రం పెద్దకొత్తపల్లి నుండి కోడేరుకు వస్తుండగా కోడేరు గ్రామ శివారులో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి రాళ్లపై పడి అక్కడికక్కడే మృతిచెందాడు. మైబుస్ అనే వ్యక్తి గ్రామపంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ప్రమాదవశాత్తు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు ఆలుముకున్నాయి. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

జిల్లాకు కొత్తగా 36 సబ్ స్టేషన్లు మంజూరు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- సోలార్ విద్యుత్తు ప్రోత్సహించాలి
- రైతులను చైతన్యం చేయాలి

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి జిల్లాలో విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరిచేందుకు జిల్లాకు కొత్తగా 36 నూతన 33/11 సబ్ స్టేషన్ లను మంజూరు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో వనపర్తి జిల్లా విద్యుత్ సమీక్షలో టీఎస్ఎస్ పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాకు విద్యుత్ మౌలిక సదుపాయాల కోసం ఇప్పటికే ప్రభుత్వం 630 కోట్లు ఖర్చు చేసిందని రఘుమారెడ్డి మంత్రికి వివరించారు. అలాగే నూతనంగా జిల్లాకు 36 నూతన 33/11 సబ్ స్టేషన్ ల ఏర్పాటుతో పాటు రూ.34.16 కోట్లతో 58 పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు తెలిపారు. రూ.137.70 కోట్లతో 12,831 వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు మంజూరు చేసినట్లు తెలిపారు. తొమ్మిదేళ్లలో 29,428 నూతన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు అయ్యాయన్నారు. రూ.143.84 కోట్లతో 33 కేవీ, 11 కేవీ, ఎల్ టీ విద్యుత్ లైన్ల నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. గత తొమ్మిదేళ్లలో విద్యుత్ సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడం మూలంగానే నేడు ఎంత విద్యుత్ డిమాండ్ పెరిగినా తట్టుకోగలుగుతున్నామన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు 6500 మెగావాట్లు ఉన్న విద్యుత్ డిమాండ్ నేడు 15 వేల మెగావాట్లకు చేరుకున్నా ఎక్కడా ఇబ్బందులు రానివ్వడం లేదన్నారు. దేశంలోని మరే రాష్ట్రంలోనూ ఇంత పెద్ద ఎత్తున ఖర్చు చేసి విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టపరిచిన దాఖలాలు లేవని మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్-ఎస్పిడిసి ఎల్ అధికారులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- వనపర్తి

9 ఏళ్లలో రూ.308 కోట్లతో విద్యుత్ మౌళిక సదుపాయాలు కల్పించామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని మంత్రుల నివాస సముదాయంలోని తన నివాసంలో నిర్వహించిన విద్యుత్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, నీటిపారుదల శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగాల అధికారులతో మంత్రి నిరంజన్ రెడ్డి శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వనపర్తి జిల్లాకు తెలంగాణ వచ్చాక 308 కోట్లతో విద్యుత్ మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అలాగే జిల్లాలో సోలార్ విద్యుత్ ను ప్రోత్సహించాలన్నారు. రైతులు సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయంలో విద్యుత్ శాఖ తరపున రైతులను చైతన్యం చేయాలన్నారు. వనపర్తి జిల్లాను పైలట్ జిల్లాగా ప్రకటిస్తే రైతులను చైతన్యం చేసి సోలార్ విద్యుత్ ను ఏర్పాటు చేసుకునేలా మా వంతు సహకారం అందిస్తామన్నారు. దేవరకద్ర నియోజకర్గం వేములలో 132/33 సబ్ స్టేషన్ పనులు వెంటనే పూర్తి చేయాలని, పాన్ గల్ మండలకేంద్రానికి 132/33 సబ్ స్టేషన్ వెంటనే మంజూరు చేయాలని ట్రాన్స్ కో సీఎండీ ప్రభాకర్ రావుకు మంత్రి విజ్ఞప్తి చేశారు. వనపర్తి నియోజకవర్గంలో గత తొమ్మిదేళ్లలో 27 నూతన సబ్ స్టేషన్లు మంజూరు కాగా 13 వినియోగంలోకి వచ్చాయని, మిగిలిన 14 సబ్ స్టేషన్ల పనులు వివిధ దశలలో ఉన్నాయన్నారు. 2014 వరకు 15,992 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉండగా, గత తొమ్మిదేళ్లలో 19,819 నూతన కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం నియోజకవర్గంలో 35,811 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. రూ.71.99 కోట్లతో 6085 నూతన ట్రాన్స్ ఫార్మర్లు, రూ.11.47 కోట్లతో 19 పవర్ ట్రాన్స్ ఫార్మర్ల ఏర్పాటు చేశామన్నారు. రూ.92.38 కోట్ల ఖర్చుతో 19,819 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చామని అధికారులు తెలిపారు. 2900 డబల్ బెడ్రూం ఇండ్లు మంజూరు కాగా నిర్మాణం పూర్తయినవి వెంటనే లబ్దిదారులకు అందజేయాలని, నిర్మాణంలో ఉన్నవి త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన 38 గ్రామపంచాయతీ భవనాలు, గిరిజన సంక్షేమశాఖ ద్వారా మంజూరైన 14 గ్రామ పంచాయతీల పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. 28 ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణం, నియోజకవర్గంలో మంజూరైన గ్రామీణ రహదారుల నిర్మాణం వెంటనే పూర్తికావాలన్నారు. రూ.300 కోట్లతో వనపర్తికి ప్రత్యేకంగా మంజూరైన మిషన్ భగీరథ పనులు మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలన్నారు. ఈ సమావేశానికి దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, టీఎస్ ఎస్ పీ డీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి, డైరెక్టర్ ఆపరేషన్స్ శ్రీనివాస్ రెడ్డి, సీజీఎం బిక్షపతి, ఎస్ఈ నాగేంద్రం, డీఈ సరేందర్, ఏడీఈ ఆదయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ శివకుమార్, ఈఈ మల్లయ్య, డీఈలు అశోక్ కుమార్, ప్రమోద్ రావు, నీటిపారుదల శాఖ, గ్రామీణ నీటిసరఫరా విభాగాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నెట్టెంపాడు, గట్టు ఎత్తిపోతల భూసేకరణ

నవతెలంగాణ- వనపర్తి

నెట్టెంపాడు గట్టు ఎత్తిపోతల భూసేకరణను 15 రోజులు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ మంత్రుల నివాసంలో నిర్వహించిన వనపర్తి, నాగర్ కర్నూలు, జోగుళాంబ గద్వాల జిల్లాల సాగునీటి పారుదల శాఖ అధికారులు, ఎమ్మెల్యేలతో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భీమా 27, భీమా 19 ప్యాకేజీ కింద అవసరాన్ని బట్టి వెంటనే నీటిని విడుదల చేయాలన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. సవాయిగూడెం బ్రాంచ్ కెనాల్, ఘణపురం, బుద్దారం రిజర్వాయర్ల టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలన్నారు. చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఘణపురం బ్రాంచ్ కెనాల్ పై ఉన్న అసంపూర్తి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వెంకట్రామ్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, సీఈ రఘునాథ్ రావు, ఎస్ఈలు సత్యశీలారెడ్డి, శ్రీనివాసరావు, ఈఈలు మధుసూధన్, సురేష్, డీఈలు, ఏఈలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

చట్టాల పై అవగాహన పెంచుకోవాలి



నవతెలంగాణ- వనపర్తి

చట్టాలపై మహిళలతోపాటు ప్రజలంతా అవగాహన పెంచుకోవాలని రెండవ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి వై జానకి సూచించారు. వనపర్తి పట్టణంలోని యోగా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ప్రత్యేకంగా వరకట్న నిషేధం గృహహింస చట్టం భరణము బాల్యవివాహాలు ఆస్తి హక్కులు, ఫోక్సో చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మహిళలకు అవసరాన్ని బట్టి చట్టాలను అధ్యయనం చేయాలని, దాని ద్వారా కుటుంబం చైతన్యవంతం అవుతుందన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులలో అత్యధికంగా చట్టాలపై అవగాహన లేకపోవడం వల్లనే బాధితులకు ఎలా స్పందించాలో ఏం చేయాలో తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పి తిరుపతయ్య కృష్ణయ్య, ఆంజనేయులు, యోగా కేంద్రాన్ని నిర్వాహకులు శోభావతి,జయమ్మ టీచర్ శివలీల, శ్రీలత, విజయలక్ష్మి, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలి..



కందనూలు : ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన హర్షవర్ధన్ రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ నేత నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా నిర్వీర్యం చేయడం వల్ల ప్రజాస్వామ్యం కొనసాగడం లేదని ఇష్టానుసారంగా తీసుకుంటున్న నిర్ణయాల వల్ల దోచుకోవడం దాచుకోవడం వల్ల రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క కాలేశ్వరం ప్రాజెక్టులోనే మోటార్ల కొనుగోలులో వేల కోట్ల అవినీతి జరిగిందని అన్నారు నిత్యం కెసిఆర్ అవినీతిపై ప్రకటనలు చేసే బిజెపి నాయకులు ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ప్రజాస్వామ్యం మనుగడ కొనసాగాలంటే అవినీతి పాలన అంతం చేయాలని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో నాయకులు శశిధర్ రెడ్డి అర్థం రవి సుమిత్ర నారాయణ గౌడ్ పాండు నిజాం తదితరులు పాల్గొన్నారు

బీఎస్పీలోకి చేరికలు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని ఆయన నివాసంలో శనివారం నాడు వనపర్తి మండల పరిధిలోనిఅంజనగిరి రైతులు బీఎస్పీ పార్టీలోకి భారీగా 100 మంది రైతులు చేరారు. ముఖ్య అతిథి పస్పుల రామకృష్ణ పార్టీ నీలి ఖండువాలు కప్పి రైతులను పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మూడుతరాలుగా దున్ని సాగు చేసుకుంటున్న ఇనాం భూములకు పట్టాలు ఇవ్వకపోవడం విడ్డూరం ఉందన్నారు. ఇన్నేళ్లుగా అధికారంలో వున్న పార్టీలు ఓట్లప్పుడు మాత్రం పట్టాలు చేయిస్తామని మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకుని రైతులను మోసం చేసి పబ్బం గడుపుకున్నారని విమర్శించారు. ఇప్పటికైనా మేల్కొని బీఎస్పీ లో చేరినందుకు ఆయన రైతులను అభినందించారు. అంజనగిరి రైతులకు ఇనాం భూములకు పట్టాలు వచ్చేంత వరకు బీఎస్పీ. రైతుల పక్షాన నిలిచి పోరాడుతుందని ఆయన హామీ ఇచ్చారు. మండ్ల బండలయ్య నాయకత్వంలో రైతులు చేరినందుకు ఆయనను నాగనమోని చెన్నరాములు ముదిరాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి ఘనపురం కృష్ణ , జిల్లా నాయకులు చిరంజీవి,తిరుమలేశ్, అసెంబ్లీ అధ్యక్షులు గట్టు మన్నెం, ప్రధాన కార్యదర్శి శ్రీరంగాపురం ఎంపీటీసీ , మండల శాఖ అధ్యక్షులు గుడిసె రాంబాబు, దండు రాజు,బంకల అజయ్,కొరిగె గోపాల్ , ప్రధాన కార్యదర్శులు గుడిసె ధర్మన్న , మండ్ల మైబూస్ వాల్మీకి,కుంటి మధు,పెబ్బేరు మండల మహిళా అధ్యక్షురాలు బండారి సుజాత పాల్గొన్నారు .

మాతా శిశు సంరక్షణ కేంద్రానికి లైట్లు వేయించండి

నవ తెలంగాణ- వనపర్తి రూరల్



వనపర్తి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందు గల బాలుర డిగ్రీ కళాశాల ముందు ఉన్నటువంటి మాతా శిశు సంరక్షణ కేంద్రానికి స్తంభాలు వేసి లైన్లు తీశారు. కానీ డిగ్రీ కాలేజ్ ముందు నుంచి ఆసుపత్రి వెళ్లే మధ్యదారి వరకు రాత్రి అయితే చిమ్మ చీకటిగా ఉంటుందన్నారు. రాత్రి సమయంలో ఆస్పత్రికి రావాలంటే ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రాత్రి అయితే ఆసుపత్రి నుంచి బయటికి రావాలన్న ఊర్లో నుంచి ఆసుపత్రికి రావాలన్న దారి ఎక్కడుందో తెలియని పరిస్థితి ఉందని ఆర్గనైజేషన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు జిటి శ్యామ్ అన్నారు ఇకనైనా అధికారులు ఈ సమస్యను పరిష్కారం చేయాలని వారు కోరారు.

రేపటి ప్రజావాణి రద్దు : ఇంచార్జ్ కలెక్టర్

వనపర్తి : మహబూబ్ నగర్, రంగా రెడ్డి, హైదరాబాద్ టిచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయబడినదని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లో సోమవారం టిచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ జరుగుతున్నందున ప్రజా వాణి రద్దు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎవరు కూడా కలెక్టరేట్ కార్యాలయానికి రాకుడదని ప్రజలు గమనించాలని కలెక్టర్ తెలిపారు.

మహిళల అభివృద్ధి పై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు: జడ్పీ చైర్మన్



నవతెలంగాణ- వనపర్తి

మహిళల అభివృద్ధి పై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదని వనపర్తి జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి అన్నారు. ఐద్వా మహిళా రాజకీయ శిక్షణా తరగతులు వనపర్తి జిల్లా కేంద్రం లోని జడ్పీ హల్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతులకు జిల్లా సహాయ కార్యదర్శి సాయి లీల ప్రిన్సిపల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. లక్ష్మీ,ఖాన్, అవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జబ్బార్. ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ కమిటీ గంధం నాగరాజ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించకుండా జనాభాలో సగభాగమైన మహిళలకు ఉద్యోగావకాశాల్లో పరిపాలన ఆర్థికపరమైన అవకాశాలు కల్పించకుండా మహిళా అభివృద్ధి సాధికారత సాధ్యమేనా అని ప్రశ్నించారు. విద్య వైద్యం ఉపాధి అందించడంలో మహిళలపై జరుగుతున్న అత్యా అత్యాచారాలు నివారించడంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించటం లేదని మహిళలకు రక్షణ కరువైందని అభద్రతతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేద వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నేటికి నెరవేరలేదని అర్హులందరికీ ఇండ్లు ఇళ్ల స్థలాలు డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అభయాసం అమలు జరిపి అందరికీ పెన్షన్ సౌకర్యాలు ప్రభుత్వ మెరుగైన విద్య వైద్యాన్ని ఉచితంగా అందరికీ అందుబాటులో తీసుకువచ్చే దాంట్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మనుధర్మ సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్నదని అదే జరిగితే మహిళహక్కులు, స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు ఉండవని దానికి వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. మద్యపానం వలన ప్రభుత్వాలకు అదయం వస్తుందే కానీ మత్తులో యువత వుండడం వలన మహిళలపై హింస పెరుగుతుంది అని అన్నారు. బడా వ్యాపారము ఈ వస్తువు అమ్మిన దానిపై మహిళల బొమ్మలు వేసి ఆదాయాలు గడిస్తున్నారని అన్నారు. మహిళలు అయినటువంటి వీరవనితలు సావిత్రిబాయి పూలే, చాకలి ఐలమ్మ, కమలమ్మ చాలానే ఉన్నారు. కానీ స్త్రీ శక్తి నేటికీ సమంత్వంకు నోచుకోలేదని, దీనికి కారణం పాలకులే అని అన్నారు. మహిళా అభివృద్ధి సాధికారత సాధించాలంటే కేరళ తరహా ఎర్రజెండా ప్రభుత్వం రావాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు రేణుక, కవిత, సువర్ణ, ఆకాశవేణి, అలివేల, అనంతమ్మ, పద్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

నాలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామా

- చిన్నారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామాలు చేస్తున్నట్లు వెల్లడి
- సంఘీభావం తెలిపిన పిసిసి మాజీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్

నవతెలంగాణ- వనపర్తి

కాంగ్రెస్ పార్టీ తరపున వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా చిన్నారెడ్డి పోటీ నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేస్తూ వనపర్తి మున్సిపాలిటీకి చెందిన నలుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఉద్యమ నేత లక్కాకుల సతీష్ కుమార్ నివాసంలో పదవ వార్డు కౌన్సిలర్ జయసుధ మధు గౌడ్, 31వ వార్డు కౌన్సిలర్ బండారు రాధాకృష్ణ, 21వ వార్డు కౌన్సిలర్ బాపనిపల్లి వెంకటేష్, 14వ వార్డు కౌన్సిలర్ బ్రహ్మం చారిలు రాజీనామా పత్రాలపై సంతకాలు చేసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారెడ్డి అంటే తమకి ఎంతో గౌరవం ఉందని ప్రస్తుత పరిస్థితులను బట్టి నియోజకవర్గ ప్రజలంతా ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ తిడుతున్నారని, అలాంటి సంఘటనలు చూసి విన్నప్పుడల్లా తాము కలత చెందుతూ మనోవేదనకు గురై రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించారు. చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చాలా సీనియర్ నాయకులని ఆయనకు అగ్రనాయకత్వం దగ్గర మంచి గౌరవం ఉన్నప్పటికీ నియోజకవర్గంలో ప్రజల విశ్వాసం కోల్పోయినందున పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి దూరమై కొత్త వారిని ఆహ్వానించాలని సూచించారు. లేదంటే బిఆర్ఎస్ కు రాజీనామా చేసి భవిష్యత్ కార్యాచరణ కోసం వేచి ఉన్న వ్యక్తులను ఆహ్వానించినా తమకు అభ్యంతరం లేదని అన్నారు.

మనోభావాలు దెబ్బతిన్నందుకే వ్యతిరేకించాం

పీసీసీ మాజీ సభ్యులు బండారు శ్రీనివాస్ గౌడ్

ఏళ్ల తరబడి కాంగ్రెస్ లో పనిచేస్తున్న తమ అవసరం లేకుండానే కొత్త వారితో పని చేయించుకుంటానని మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి బాహటంగా ప్రకటించడం సీనియర్లందరినీ కలచివేసిందని పిసిసి మాజీ సభ్యులు, మాజీ మార్కెట్ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి సీనియర్లు అవసరం లేదనే తరహాలో మాట్లాడినందుకే పార్టీలో విభేదాలకు కారణమయ్యాయని, సీనియర్లు అవసరం లేనప్పుడు ఏళ్ల తరబడి ప్రజలు వద్దంటున్నా 1990 దశకంలో నుంచి ప్రతిసారి ఇదే ఆఖరి ఎన్నికలంటూ ప్రజలను నాయకులను కార్యకర్తలను మభ్యపెడుతూ ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాడని విమర్శించారు. ఎన్నికల్లో ఓటమి పాలైతే పార్టీని నాయకులను పట్టించుకోకుండా వెళ్ళిపోవడం ఎన్నికలు వచ్చే ఆరు నెలల ముందు నియోజకవర్గానికి వచ్చి హడావిడి చేయడం చిన్నారెడ్డికి అలవాటైందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పదవి నుంచి చిన్నారెడ్డి తప్పుకుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆయనకు ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవులు వస్తాయని అన్నారు. చిన్నారెడ్డికి ఎమ్మెల్సీ, రాజ్యసభ పదవులు రాకుంటే తాము ప్రాణ త్యాగం చేసేందుకు కూడా వెనకాడమన్నారు. త్వరలోనే పదివేల మంది నాయకులు, కార్యకర్తలను ఒక చోటికి సమీకరించి ఎమ్మెల్యే అభ్యర్థి ఎవరనేది సమిష్టిగా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు..

కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలివ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ- వనపర్తి

కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘడించుటకై ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక.రైతాంగ. ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ.. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. వనపర్తి మండలంలోని నాగవరం తాండ. రాజపేట్. రాజపేట్ తాండ గ్రామాలలో ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి మాట్లాడుతూ... కేంద్ర బిజేపీ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని. ప్రజా సంపద మొత్తం దోచి బడా కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా రాయితీల రూపంలో ఇస్తుందని. ప్రజా సంక్షేమ పాలనను గాలికి వదిలేసిందన్నారు. పేదరికం. నిరుద్యోగం లాంటి రంగాలలో భారతదేశ ప్రతిష్ఠను దిగదర్చే విధంగా పాలన కొనసాగిస్తున్నారని. మత విద్వేష రాజకీయాలతో లబ్ది పొందాలని బిజెపి చూస్తుందని వారు ఆరోపించారు. కార్మికులకు కనీస వేతన 26 వేల రూపాయలు ఇవ్వాలని. కార్మిక వర్గానికి ప్రమాదకరమైనటువంటి నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలని. ఉపాధి హామీ కూలీలకు సంవత్సరం లో 200 రోజులు కల్పించాలని రోజుకూలి 600 ఇవ్వాలని. పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని.. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని.. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని. వ్యవసాయ మార్కెట్లలో దళారీ వ్యవస్థను రద్దు చేయాలని. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలను అదుపు చేయాలని. పెంచిన పెట్రోల్. డీజిల్ వంట గ్యాస్ ధరలను తగ్గించాలని. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నాను. సాధన కోసం ఢిల్లీ లో ఏప్రిల్ 5 న జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష్ ర్యాలీ. భారీ ప్రదర్శన లో లక్షలాది మంది గా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు కార్మికులు బాలరాజు, ఈశ్వరమ్మ,సువర్ణ, సురేందర్,ఉషన్న, దేవన్న, రాములు, బాలు, జగన్, మన్యం, భాస్కర్.వెంకటేష్.తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీంను అభినందనలు



నవతెలంగాణ- వనపర్తి రూరల్

గాంధీభవన్లో శనివారం నాడు నిర్వహించినటువంటి స్టేట్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ మీటింగ్లో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాను టీపీసీసీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పట్టెం నవిన్ అభినందించారు. ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్లను ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ సందేశాలను షేర్ అనుసరించడం చేయడంలో చురుకుగా వ్యవహరించారని ఈ సందర్భంగా అన్ని మండలాలకు సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ ను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా టీం మాట్లాడుతూ ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాకు ఈ అవకాశం ఇచ్చారని వారి ఆశీస్సులతో ముందుకు నడుస్తామని జిల్లాలో పార్టీ అభివృద్ధి కోసం చిన్నారెడ్డి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్, కోఆర్డినేటర్ చంద్రశేఖర్, అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి వెంకటేష్, గోపాల్పేట ప్రవీణ్, శ్రీరంగాపురం రమేష్, పెబ్బేరు శ్రీకాంత్, ఖిల్లా ఘనపురం ఎండి అజీమ్, పెద్దమందడి రాజు, తదితరులు పాల్గొన్నారు.

మురుగునీరు వద్దే మంచినీరు...



వనపర్తి రూరల్ : వనపర్తి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందు గల మాతా శిశు ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజల కొరకు ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ దగ్గర నీరు క్రిందకి ప్రవేశించి ఎన్నో రోజుల నుంచి అలాగే నిల్వ ఉన్నాయని దీని ద్వారా మురుగునీరుగా ఏర్పడి దోమలు వ్యాప్తి చెందుతాయని అక్కడికి వచ్చే ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని చూడడానికి ఆసుపత్రి ఎంతో బాగుందని పరిసరాలు మాత్రం అపరిశుభ్రంగా ఉన్నాయని ఇలా ఈ విధంగా ఉంటే ప్రజలు రోగాల బారిన పడటం ఖాయమని వెంటనే అక్కడ నీరు నిలువ ఉండకుండా నిర్వాహకులు తగు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని మానవ హక్కుల రక్షణ సంక్షేమ అవగాహన ఆర్గనైజేషన్ వనపర్తి అధ్యక్షులు జిటి శ్యామ్ తెలిపారు.

బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ - కొత్తకోట



ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ ని రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి వెంటనే సస్పెండ్ చేయాలని, .లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వనపర్తి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వామన్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషిని విశ్వేశ్వర్,ఎంపిపి గుంత మౌనిక మల్లేష్,వైస్ ఎంపిపి వడ్డే శ్రీనివాసులు,సిడిసి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీలు పోగాకు విశ్వేశ్వర్,డాక్టర్ పీజే బాబు, మాజి మార్కెట్ చైర్మన్ సాక బాల నారాయణ,ఉమ్మడి జిల్లాల బీఆర్ఎస్ అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,మాజి సీడిసి చైర్మెన్ కోట్ల జగన్ మోహన్ రెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీనుజీ లు అన్నారు.బండి సంజయ్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి'అరెస్టు చేయకపోతే..ముద్దు పెట్టుకోవాలా' అని మాట్లాడడం మహిళా సమాజానికి సిగ్గుచేటని.. వెంటనే ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకుని ఎమ్మెల్సీ కవితను క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం చౌరస్తాలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు బాబు రెడ్డి,మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ ,మున్సిపల్ కౌన్సిలర్లు మహేశ్వరి రాములు యాదవ్, కొండారెడ్డి,రామ్మోహన్ రెడ్డి,ఖాజా మైనోద్దిన్,చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,ఎరుకలి తిరుపతయ్య ,కో ఆప్షన్ సభ్యులు వసీం ఖాన్,సుజాత అద్వాని శీను,తహెసీన్ వహీద్ అలీ,న్యాటేల్లి సర్పంచ్ నగేష్, నాచారం పేట తండా సర్పంచ్ గోపాల్ నాయక్,పామాపురం ఎంపిటిసి గులాబీ గోవింద్, మార్కెట్ డైరెక్టర్లు ఎల్ఐసి కృష్ణయ్య,వెంకటన్న గౌడ్,పెం టన్న యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్లు బాలకృష్ణ ,కురుమూర్తి దేవస్థానం డైరెక్టర్లు శంకర్ యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి అమ్మపల్లి బాలకృష్ణ,సాయులు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్,మహేష్,శ్యాం, చందు,అనిల్,అమర్,బ్యాంక్ శ్రీకాంత్,షకీల్,కార్తిక్ తదితరులు ఉన్నారు.

హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: డీఎస్పీ



నవతలంగాణ -ధరూర్
ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని డీఎస్పీ రంగస్వామి హెచ్చరించారు. ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ ఇన్స్టిట్యూట్ కార్యాలయంలో జిల్లాపరిధిలోని వివిధ మండలాల్లో డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన 24మందికి ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్‌ధరించి ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని అప్పుడే రోడ్డు ప్రమాదాలు తగ్గడం తోపాటు ట్రాఫిక్ ఇబ్బందులు తగ్గుతాయన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్‌లైసెన్స్ కలిగి ఉండాలని, అలాగే తప్పనిసరిగా ఇన్సూరెన్స్ సదుపాయం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల ట్రాఫిక్ ఎస్సై విజయ్‌భాస్కర్, ట్రాఫిక్ సిబ్బంది రమేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి
రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందని కంటి పరీక్షలు చేసుకోలేని పేదల కోసం ఈ కంటి వెలుగు ఎంతో ఉపయోగపడుతుందని డీఎంహెచ్వో డాక్టర్ సుధాకర్‌లాల్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నకొత్తపల్లిలో ఏర్పాటుచేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోక్యాంపు వైద్య అధికారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలు వివాహవేడుకలకు హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ- ధరూర్
గద్వాల టౌన్, గద్వాల మండలం, ధరూర్ మండల, గట్టు మండల పరిధిలోని వివిధ గ్రామంలోని పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి కానుకను అందజేశారు. ఈ కార్యక్రమంలో విని యోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షు డు మజీద్, కౌన్సిలర్ మురళి, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, జెడ్పీ కో-ఆప్షన్ మెంబర్ ఇమాన్‌సాబ్, వివిధ గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో వైస్‌చైర్మ న్ మహాదేవప్ప, బీఆర్‌ఎస్ నాయకులు మహానందిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

నవతెలంగాణ- బిజినేపల్లి
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. శనివారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు జయకృష్ణ బూత్ స్థాయిలో ప్రతి బూత్‌లో 5మంది కార్యకర్తలను నియమించారు. మండలంలోని, ఖానాపూర్, శాయిన్‌పల్లి గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ కమిటీలు వేసి అలాగే గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. బోయపూర్ గ్రామ అధ్యక్షుడిగా దాసర్లవంశీ, యూత్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా లట్టుపల్లి శివకుమార్‌ను ఎన్నుకున్నారు. ఈ క్యాక్రమంలో సురేష్ గౌడ్, అనిల్, మహేష్, రామ్‌రెడ్డి, వంశీ, సురేష్, శివకుమార్, శివశంకర్, రవి, రామకృష్ణ, చంద్రకుమార్, మహేష్, మనోహర్‌రెడ్డి, ఎండీ ఖాదర్, ఎండీ హుస్సేన్, కృష్ణ, కురుమయ్య, రామకృష్ణ, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి: బీఎస్ఎఫ్ డిమాండ్

కందనూలు: ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని బీఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ప్రైవేట్ కళాశాలల యాజ మాన్యాలు స్కాలర్షిప్ రాని విద్యార్థులకు హాల్‌టికెట్లను ఇవ్వకుండా పేద విద్యార్థులను అటెండెన్స్ ఫీజ్ అని, వివిధ రకాల ఫీజులపేరు చెప్పి ఫీజుల భారం మోపుతున్న పేద విద్యార్థులకు హాల్‌టికెట్లు ఇవ్వనటువంటి ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాన్నారు. 15నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలురాసే విద్యార్థులకు సరైన న్యాయం చేయాలన్నారు. లేని ఎడల బీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అన్ని వి ద్యార్థి సంఘాలను కలుపుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామన్నారు.

వెండి పళ్లెం బహూకరణ

అచ్చంపేట రూరల్: శ్రీ ఉమామహేశ్వర క్షేత్రాంలో జరుగుతున్న నిత్య అన్నదానానికి క్షేత్ర అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో భక్తులు స్ఫూర్తి చెంది సుమారు 46వేల విలువగల వెండి పళ్లెం బహుమతిగా ఇచ్చారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ శనివారం తెలిపారు. అచ్చంపేట వాస్తవ్యులు పులిగిల్ల భాస్కర్ రావు, ధర్మపత్ని సరళ, కుమార్తె అక్షిత ఉమామహేశ్వర క్షేత్రాన్ని దర్శించు కొని స్వామి వారి సేవలలో పాల్గొన్నారన్నారు. నిత్య అన్నదానానికి ఇట్టి విరాళాన్ని స్వచ్చందంగా ముందుకు వచ్చి ఇవ్వడం చాలా సంతోషకరమని, వీరికి వీరి కుటుంబ సభ్యులకు ఉమామహేశ్వర దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశం విజయవంతం

ధరూర్ : ప్రజా గోస బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ సమావేశాన్ని విజయవం తం చేసిన గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జిలకు, మండల అధ్యక్షులకు అసెంబ్లీ కన్వీన ర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం డీకే బంగ్లాలో బీజేపీ జాతీయ ఉపా ధ్యక్షురాలు డీకే అరుణమ్మ చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే. అరుణమ్మ మాట్లాడుతూ.. ముందుగా శక్తికేంద్రం ఇన్చార్జిలకు, కార్యకర్తలకు ఈ కార్నర్ సమావేశాలు విజయవంతం చేసి నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు మీర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సి లర్ త్యాగరాజు, మండల అధ్యక్షుడు బలిగేర శివారెడ్డి, రాజేష్ అయ్య శ్రీనివా స్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై ఆవు మృత్యువాత

కోడేరు: మండలంలోని గండికుంట దగ్గర గొల్ల వెంకటయ్య కు చెందిన ఆవు విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడింది. దీంతో ఆ రైతు అదే ట్రాన్స్ఫార్మర్ దగ్గర గోతి తీసి అవును పాతిపెట్టాడు. ఆవు విలువ రూ. 50 వేల దాకా ఉంటుందని దీంతో తనకు నష్టపరిహారం చెల్లించాలంటూ ఆ రైతు విలపించాడు. మండలంలో పలుచోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్న విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ రక్షణ కంచె ఏర్పాటు చేయడం లేదంటూ పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.

హామీలు అమలు చేయాలి

ధరూర్ : తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినహామీలను వెంటనే అమలు చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గోంగళ్ల రంజిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలో పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా గోంగళ్ల రంజిత్‌కుమార్ రాత్రి బసచేసి ఉదయాన్నే గ్రామంలో కలియ తిరుగుతూ పలు సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమ స్యలు తెలియజేస్తూ ఎన్నికలప్పుడు రెండు వర్గాలు గ్రామానికి స్మశానం కోసం ఇస్తామన్న నాలుగు ఎకరాల పొలాన్ని ఒక వర్గం వారు రెండు ఎకరా లు ఇవ్వగా, మరొక వర్గం వారు ఆ స్థలంలో శవా లను పూడ్చనీయకుండా అడ్డుకుంటున్నారని, అలాగే స్మశానానికి వెళ్లే దారి అక్రమ ణకు గురైన పాలకులు వారికి అంత పాడుతున్నారని, అలాగే చాలా వీధులలో డ్రైనే జ్ వ్యవస్థలేక మురుగునీరు ఇళ్ల ముందరనే నిలుస్తుందని వివిధ సమస్యలను ప్రజలు గొంగళ్ల రంజిత్ కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా గొంగళ్ల రంజిత్‌కుమార్ వెంటనే ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలు చేయకపోతే ప్రజాక్షేత్రంలో మిమ్మల్నిదోషులుగా నిలబెట్టడమేగాక నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రజలను సంఘటితం చేసి పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమం లో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు అడవి ఆంజ నే యులు కృష్ణ, జగదీష్, దరెప్ప, నరసింహులు, వెంకటేష్, రామాంజనేయులు, చిన్న సవారి, సవారప్పలతోపాటు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ నాయకులు, రంగ స్వామి, పరశురాముడు, ప్రేమ్ రాజ్ పశుల నరసింహులు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమాలను ప్రజలకు చేరవేద్దాం

• సర్పంచ్ చింత పరుశరాములు

నవతెలంగాణ- తెలకపల్లి
తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవచేసి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి చేస్తున్న నియోజకవర్గ అభివృద్ధిని తెలియజేయాలని సర్పంచ్ చింతపరుశరాములు అన్నారు. శనివారం మండల పరిధిలోని బొప్పల్లిలో సోషల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామాలకు సంక్షేమ పథకాలు అందుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కొరత తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింత పరిశరాములు తోపాటు బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇన్‌చార్జి కోట్ల శ్రీనివాసులు, సోషల్‌మీడియా ఇన్‌చార్జి రాకొండ పర్వతాలు, లక్ష్మరం బాలు, బి సత్యనారాయణ, సురేష్, గాజులచందు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మల్లేష్‌యాదవ్, నాయకులు కురుమయ్య, నేరడి మల్లేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



ఎక్కడపడితే.. అక్కడ పార్కింగ్..

• అడిగే వారు ఎవరు..! • ఇరుకైనా రోడ్లతో ప్రజల అవస్థలు



నవతెలంగాణ -అచ్చంపేట
మున్సిపాలిటీ కేంద్రం పట్టణంలో పెరుగుతున్న వాహనాలకు అనుకూలంగా రోడ్లు లేకపో వడంతో వాహనదారులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని అన్నిపట్టణ కేంద్రాలలో రోడ్ల విస్తరణ జరుగుతున్నప్పటికీ అచ్చంపేటలో మాత్రం రోడ్డు విస్తరణ పనులకు మోక్షం లభిం చడం లేదు. కొందరి ఇండ్లు రోడ్డు వెడల్పులో కటింగ్ అవుతున్నాయి. అర్‌అండ్ బీ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు నోటిసులు ఇచ్చారు. రొడ్డు వెడల్పు పనులకు నిధులు వచ్చిన రాజకీయంగా అడ్డుతగులుతున్నారు. ఇరుకురోడ్లతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఏడాది కేడాది పట్టణంలో వాహనాలు, ద్విచక్రవాహనాలు పెరుగుతున్నాయి. పట్టణం కూడా విస్తరి స్తుంది. నివాసగృహాలు పెరుగుతున్నాయి. పట్టణంలో 20వార్డులు 30 వేల పైగా జనాభా నివా సం ఉంటున్నారు. వివిధ పనులకోసం ప్రతిరోజూ వివిధ గ్రామాల నుంచి పట్టణానికి వస్తారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల బస్సులు, కళశాల విద్యార్థులు వేల సంఖ్యలో వస్తారు. నిత్యం పట్టణం ప్రధాన రహదారి వాహనాలతో రద్దిగా ఉంటుంది. కర్నాటక, మహారాష్ట్ర, తాండురు, మహబూబ్‌నగర్, కర్నూల్ ప్రాంతాల బస్సులు, ప్రైవేట్ వాహనాలు ఈ దారి గుండానే శ్రీశైలం వెళ్తాయి. పెరిగిన జనాభాకు అనుకూలంగా విశాలమైన రోడ్లు సౌకర్యాలు కల్పించడంలో పాలకులు అధికారులు పూర్తిగా విఫలమైయ్యారు.

ప్రధాన రహదారికి ఇరువైపులా వ్యాపార దుకాణాలు ఉన్నాయి. కొందరు వ్యాపారులు మెటీరియల్స్‌ను కాలిబాటను నడిచే స్థలాల్లో వాహనాలు పెడుతున్నారు. బాటసారులు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లలో దుకాణాలు నిర్వహిస్తున్నారు. దుకాణాల వద్దకు వచ్చిన ప్రజలు తమ వాహనాలను రోడ్డుమీద పార్కింగ్ చేస్తున్నారు. వాహ నాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. మరో పక్క పోలీసులు ఫొటోలు తీస్తు న్నారు. చాలాన్లు ఇంటికి వస్తున్నాయి. పెరిగిన వాహనాలకు అనుకూలంగా పార్కింగ్‌లు ఏర్పాటుచేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా లింగాల రోడ్ అంబేద్కర్ చౌరస్తా నుం చి పాత ఆంధ్రాబ్యాంక్ వరకు తీవ్రంగా ట్రాఫిక్ సమస్య ఉంటుంది. అదేవిధంగా కింది బస్టాండ్, ఎస్‌బీఐ బ్యాంక్, తెలంగాణతల్లి విగ్రహం ఎదురుగా నిత్యం వాహనాలు రోడ్డుమీద పార్కింగ్ చేస్తున్నారు. ఉప్పునుంతల రోడ్డు వ్యవసాయ మార్కెట్‌వరకు ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. మున్సిపాలిటీ అధికారులు పార్కింగ్ స్థలాలను గుర్తించాలని ప్రజలు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం సాధ్యం



తెలకపల్లిలో..



బల్మూరులో..

• మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి
• ప్రజా వ్యతిరేక విధానాలను తరిమేద్దాం

నవతెలంగాణ - తెలకపల్లి
కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సంక్షేమాలు సాధ్యమని మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకు లు నాగం జనార్ధన్ రెడ్డి అన్నారు శనివారం మండల పరిధిలోని చిన్న ముద్దునూరు గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్క రించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడు తూ గ్యాస్ ధరల పెంపుదల, జీఎస్టీ, డబల్ బెడ్ రూం ఇళ్లు, దళితబంధు, ఉద్యోగాలు, ఊళ్ళల్లో రోడ్లు, పెన్షన్లు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను అందరం కలిసి ఆ పార్టీలను రాబోయే ఎన్నికల్లో తరిమే ద్దా మని పిలుపునిచ్చారు. వందలాది యువత బలిదానాలకు చలించిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది. ఇటువంటి కాం గ్రెస్ పార్టీ, ఇందిరమ్మ రాజ్యం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, 500 రూపాయలకే గ్యాస్ ఇస్తామని, రైతుల కు ఏక కాలంలోనే రుణ మాఫీ చేస్తామని, ఇందిరమ్మ ఇళ్లకు రూ. 5 లక్షలు ఇస్తామని, కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇస్తామని, అర్హతున్న ప్రతి ఒక్కరికీ పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కా ర్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు డా.నా గం శశిధర్ రెడ్డి, పీసీసీ సభ్యులు వి. బాలాగౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అర్థం రవికుమార్, మాజీ జెడ్పిటిసి నారాయణ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, గౌరవ అధ్యక్షుడు బాలాగౌడ్, టీచర్ పర్వతాలు కాంగ్రెస్‌జిల్లా మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బల్మూరు
గత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో పట్టాలు పంపిణీచేసి పేదలకు అందజేసిందని మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షుడు డా.వంశీకృష్ణ అన్నారు. శనివారం మండలంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదల భూములను ప్రభుత్వం, నాయకులు కార్యకర్తలు స్వాధీనం చేసుకోవడం సిగ్గుచేటని అన్నారు. గతంలో ఇచ్చిన ప్లాట్లను తిరిగి స్వాధీనం చేసుకుంటామంటే కాంగ్రెస్ ఆధ్వర్యంలో చూస్తూ ఊరుకోమని, బాధితుల తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు. మండలంలోని తుమన్‌పేటలో అక్కడ ఉన్నటువంటి ఇండ్ల స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

13న ధర్నాను విజయవంతం చేయండి

• జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ -బిజినేపల్లి
మండలంలోని పాలెం మేజర్ గ్రామపంచాయతీలో శనివారం గ్రామ పంచాయతీ కార్మికుల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గతమూడు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంలో గ్రామపంచాయతీ కార్మికులు చాలా ఆవేదనగా ఉన్నారని, చాలీచాలని వేతనాలతో పూటగడమే కష్టంగా ఉందన్నారు. వచ్చేజీతం నెలల తరబడి రాకపోవడంతో కార్మికులు ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగభద్రత కల్పించి పెర్మనెంట్ చేయాలన్నారు. కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర కమిటీ నిర్ణయం మేరకు ఈ నెల 13న జిల్లా కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్ర మానికి జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామపంచాయతీ కార్మికులుఅధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజినపల్లి మండల అధ్యక్షుడు వెలిగొండ రాములు, బుద్దుల స్వామిరె డ్డి, వెంకటయ్య, మశయ్య, బుచ్చన్న పర్వతాలు, కొండయ్య, రామేశ్వరమ్మ, అంజనమ్మ, బంగారమ్మ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ లెటర్ అందజేత



నవతెలంగాణ- ధరూర్
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండల పరిధిలోని కొండపల్లి గ్రామానికి చెందిన శివకృష్ణకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి మంజూరైనా రూ. 2లక్ష 50వేల ఎల్‌వోసీ లెటర్‌ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, కౌన్సిలర్ నరహరి శ్రీనివాసులు, బీఆర్‌ఎస్ నాయకులు జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

చదువుతోపాటు ప్రతి క్రీడలో రాణించాలి

• కేజీబీవీ పాఠశాల ఎస్ఓ శైలజ

ఊరుకొండ : విద్యార్థినులు చదువుతోపాటు ప్రతి క్రీడలో రాణించాలని కేజీబీవీ పాఠశాల ఎస్ఓ శైలజ అన్నారు. శనివారం కేజీబీవీ పాఠశాల విద్యార్థినులు ఈ నెల 5న భువనగిరి యాదాద్రి జిల్లాలో విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ దూ-ఇండియా ఆధ్వర్యంలో జరిగినటువంటి జాతీ యస్థాయి కరాటే పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినులకు మండల ముఖ్య నాయకులతో కలిసి మెడల్స్‌ను ప్రధానం చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు గిరినాయక్, జంగయ్య, కొమ్ము రాజయ్య, నరేష్, సందీప్ కుమార్, బండి మల్లేష్, ఖాదర్ పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలపై ఫిర్యాదు..

ఊరుకొండ : బీఆర్‌ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల ఎంపీపీ బక్క రాధ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వీరారెడ్డి లు ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ ప్రతిష్ఠాపనలో బాద్మి శివకుమార్..

ఊరుకొండ : మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీ హరి హర జ్ఞాన క్షేత్ర నూతన దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠలో భాగంగా మూడవరోజు ధన్యాదివాసం తర్వాత సాయంకాలం పుష్పదివాసం కార్యక్రమం లో రాష్ట్ర సంగీత నాటక మాజీ చైర్మెన్ బాద్మి శివకుమార్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు చిత్తనూరి కుటుంబ సభ్యులు, గ్రామ సర్పంచ్ అనితనాగోజీ, ఉప సర్పంచ్ బుచ్చమ్మపాపయ్య, వార్డు సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. చిత్తనూరి కుటుంబీకులు జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ శాఖ మంత్రిని కలిసిన పీఏసీఎస్ చైర్మన్

నర్వ: వ్యవసాయ శాఖా,సహకార శాఖా మాత్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని శనివారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో పిఎసిఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి కలిసి వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. కొన్ని రోజుల క్రితం గాయపడిన సమాచారాన్ని తెలుసుకున్న చైర్మన్ మంత్రి త్వరగా కోలుకోవాలని పూర్తి ఆరోగ్యంతో మన అందరి మధ్యలోకి త్వరగా రావాలని కోరారు.

పాఠశాలలో అంబలి కేంద్రం ఏర్పాటు

పెద్దకొత్తపల్లి:
మండల పరిధిలోని యాపట్ల గ్రామంలో శుక్రవారం అక్షరం డెవలప్మెంట్ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలి కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అక్షర డెవలప్మెంట్ చైర్మన్ సురేష్ మాట్లాడుతూ ఈ అంబలి కేంద్రం వల్ల రాబోయే ఎండాకాలంలో విద్యార్థులకు చల్లదానాలు ఇస్తుందని, వివిధ రకాల విటమిన్లు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సీతారాం, యాపట్ల ఉపసర్పంచి అజయ్ కుమార్, అక్షర డెవలప్మెంట్ చైర్మన్ సురేష్ , శ్రీను, కృష్ణ , విష్ణు తదితరులు పాల్గొన్నారు.

విచారణ జరిపించాలి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్
నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం మన్ననూరు బాలికల గురుకుల పాఠశాలలో నిఖిత విద్యార్థిని మరణాన్ని ఆత్మహత్యగా చిత్రీక రించడం సరికాదని అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు పాత్కుల శ్రీశైలం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ.. నిఖితది ఆత్మహత్య కాదని హత్య అని ఆరోపించారు. ఈ హ త్యపై హైకోర్టు సిటింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కాసిం, మాల మహా నాడు జిల్లా నాయకులు కిన్నెర పాండు, నాయకులు, అశోకు, ఎనుపో తుల అనిల్, చారకొండసత్యం, కొంకి విజయ్, పవన్, వెంకటేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్: ఎస్పీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా జిల్లాలో 5 పోలింగ్ కేంద్రాల పటిష్ట బంధవస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎవరు కూడా గుంపులు గుంపులుగా ఉండరాదని అన్నారు. 13న జరిగే ఉపాధ్యాయ ఎలక్షన్స్ సందర్భంగా పోలీస్ అధికారులకు వైర్లెస్ సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించి బందోబస్తుకు సంబం ధించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాల్లో 664మంది ఉపా ధ్యాయ ఓటర్లకు 5పోలింగ్ కేంద్రాలను రెండు రూట్లుగా విభజించి ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సుతో ఒక్కొక్క రూటుకు ఒక సీఐ ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్‌తో ఒక రూట్‌కు ఎస్ఐ ఆధ్వర్యంలో ఆర్మడు పోలీస్‌తో మొబైల్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ కేంద్రాల వద్ద ఒక ఎస్సై ఇన్చార్జితోపాటు 1 ఏఎస్ఐ, 1 హెచ్‌సి, 01 డబ్ల్యూ పిసి, 3 కానిస్టేబుల్స్‌తో ప్రతి పోలింగ్‌స్టేషన్ వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, వంద మంది పోలీస్ అధికారులు సిబ్బందితో ఎలక్షన్స్ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచి 13వ తేదీ సాయంత్రం వరకు మద్యం దుకాణాలు మూసి వేయడం జరుగుతుందని, అక్రమంగా మద్యం సరఫరా చేయకుండా నిఘా ఏర్పాటుచేయాలని సంబంధిత అధికారులకు ఎస్పీ ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ముగిసే వరకు బంధవస్తులో ఉన్న పోలీసు అధికారులు అత్యవసర సమయంలో ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

పండుగలు ఆధ్యాత్మిక చిహ్నాలు: ఎమ్మెల్యే

నవ తెలంగాణ - తెలకపల్లి
పండుగలు మన ఆచార సాంప్రదాయ ఆధ్యాత్మిక చిహ్నాలు అని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కురుమ యాదవుల ఆరాధ్య దైవం ఎల్లమ్మ తల్లిని సాంప్రదాయ దుస్తులు ధరించి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల ఈదుల నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హనుమంతరావు, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, ఎంపీటీసీ ఆర్ రమేష్, ఉప సర్పంచ్ కృష్ణయ్య, సొంటి శ్రీను, మాజీ సింగిల్ విండో చైర్మన్ కే లక్ష్మారెడ్డి, కురుమ యాదవుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు

నవతలంగాణ- ధరూర్
జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి నియామకమైన సందర్భంగా కౌన్సిలర్ మురళి, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడు పాండు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, వెంకటేష్ పాల్గొన్నారు.

పట్టభద్రులకు తపాలా జీవిత భీమా పాలసీలు

-తపల శాఖ పేట సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షకులు రవికుమార్

నవ తెలంగాణ-ఊట్కూర్
కేవలం ప్రభుత్వ ఉద్యోగులు, కొన్ని వర్గాల ప్రజలకు మాత్రమే అందుబాటులో ఉండే తపాలా జీవిత భీమా పథకం ఇకనుంచి పట్టభద్రులు, డిప్లొమా పూర్తిచేసిన వారికి వర్తిస్తుందని తపాలా శాఖ నారాయణపేట సబ్ డివిజన్ సహాయ పర్యవేక్షులు రవికుమార్ శనివారం ఒక ప్రక టనలో తెలిపారు. పేట ప్రధాన తపాలా కార్యాలయంలో పనిచేయుచున్న తపాలా సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ తపాలా జీవిత భీమా పాలసీలకు సంబంధించి కరపత్రాలు జారీచేయడం జరిగిందన్నారు. ఈ తపాలా భీమా పథకంలో మిగిలిన కార్పొరేట్ సంస్థలతో పోలిస్తే తక్కువ ప్రీమియంతో ఎక్కువ బోనస్ పొందవచ్చని, అంతేకాకుండా రుణాలు అప్పగింత, ఉచితంగా నామినేషన్ మార్పు, ఆచరణ, పాలసీల పునరుద్ధరణ, ఆదాయపు పన్ను మినహా యింపు తదితర సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు. ఈ పథకానికి అర్హత లేనివారికోసం గ్రామీణ తపాలా జీవితభీమా పథకం అందుబాటులో ఉందన్నారు. 19 -55 ఏళ్ల లోపు వయస్సు కలవారు ఈ గ్రామీణ తపాలా జీవిత భీమా పాలసీలు గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 10నుంచి 24వరకు ప్రత్యేక మేళాలు గ్రామాలలో/ పట్టణాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. మిగతా వివరాలకోసం మీ దగ్గరలోని తపాలా కార్యాలయాలకు సంప్రదించాలని సూచించారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నవ తెలంగాణ- గట్టు
మండల కేంద్రంలోని శనివారం కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సెంట్రల్ బృందం పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఉన్న డెలివర్ రూమ్, ల్యాబ్ గది రోగులు ఉండేగది, పరిశుభ్రత గురించి, అదేవిధంగా రికార్డులను పరిశీలించారు. అనంతరం వారు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి డాక్టర్ హిందూమతి పటేల్ మాట్లాడుతూ.. పీహెచ్‌సీలోని ఉన్న ప్రతి గదికానీ, ఆరోగ్యకేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. ఆస్పత్రికి ఏమేం కావాలో వాటిపై ఒకలిస్టు తయారు చేసుకుని ఆస్పత్రికి కావాల్సిన అన్నింటిని కూడా సెంట్రల్ టీం వారు సెంట్రల్‌కి పంపిస్తామని వారు తెలియజేశారు. వారితోపాటు సెంట్రల్ టీం వారు హమాద్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ స్రవంతి, డాక్టర్ రాజు, సీహెచ్ హుస్సేన్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

కృష్ణ: మండలంలోని లిటిల్ ఏంజెల్స్ ప్రాథమిక పాఠశాల టై రోడ్ గుడెబల్లూర్ పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తమకు నచ్చిన పాత్రలను పోషించి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహు మతులను అందించారు. పాఠశాల యాజమాన్యం బి కృష్ణ, బి తిమన్న ప్రధానోపాధ్యాయురాలు విద్య, ఆనందం పాల్గొన్నారు.